www.aksharadarbar.com
బుధవారం 23, అక్టోబర్ 2024

అక్షర దర్బార్
voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :220 | పేజీలు : 06 | వెల : 05

ఘనంగా కొండా మురళి బర్త్ డే వేడుకలు

- నందనాయక్ తండా వద్ద అన్నదానం
- హాజరైన మంత్రి సురేఖ

03

సీజన్@ రూ.30లక్షలు!

ఓ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఆమ్‌దాన్

- టెక్నికల్ అసిస్టెంట్ గా పౌర సరఫరాల సంస్థలో అడుగు
- సివిల్ సప్లై గోదాముల వద్ద సీఎంఆర్ పాసింగ్ విధులు.. అక్రమార్జనే టార్గెట్
- భీమారంలోని తన ఇల్లే అడ్డాగా రైస్ మిల్లర్లతో చర్చలు.. బెదిరింపులు
- ముడుపులు తీసుకుని టెస్టులు లేకుండా నాణ్యత లేని బియ్యం పాసింగ్
- ఇలా ఏటా రెండు సీజన్లలో రూ.60 లక్షలకుపైగా ఆర్జన
- ఎనిమిదేళ్లలో ఒక టీప రూ.కోట్లు కూడబెట్టిన వైనం
- ప్రభుత్వ నిఘా విభాగాల ఆరా... అధికారుల విస్మయం

02

అవుట్ సోర్సింగ్ ఉద్యోగి. పౌరసరఫరాల సంస్థలో టెక్నికల్ అసిస్టెంట్ (టీప)గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇందులో ఏముంది అనుకుంటే పప్పులో కాలేసినట్లే.. ఒక ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ కు లేని ఆమ్ దాన్ ఈ అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి ఉంది. ఇతను టీపగా పౌరసరఫరాల సంస్థలో చేరి ఎనిమిదేళ్లు అవుతుందో లేదో గానీ రూ.కోట్లు ఆర్జించాడు. వరంగల్ మహానగరంలో నగర నడిబొడ్డున హనుమకొండ భీమారంలో ఈ టీపకు విశాలమైన ఓ భవనం ఉంది. రూ.కోట్ల పెట్టుబడులతో బిజినెస్ చేస్తున్న రైస్ మిల్లర్లు విధి లేని పరిస్థితిలో తమ స్థాయిని పక్కనపెట్టి ఇతని ఇంటికి చేరుకుంటున్నారు. తమ బిజినెస్ ఆటంకం లేకుండా ముందుకు వెళ్లడానికి ఆయనతో చీకటి పడ్డాక మాట్లాడుతున్నారు. ఇంకేముంది అవగాహన కుదరగానే తెల్లవారి సదరు రైస్ మిల్లర్ల బియ్యం ఎలా ఉన్నా పరీక్షలు లేకుండా సివిల్ సప్లై గోదాముల్లోకి పాసింగ్ అవుతున్నాయి. ఇలా ఒక్కో ఏసీకే ద్వారా ఈ టీపకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ముడుతున్నాయి. ఈయన పనిచేస్తున్న జిల్లాలో కేవలం గత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఇప్పటివరకు దాదాపు 300కుపైగా ఏసీకేల బియ్యం (ఒక్కో ఏసీకే 290 క్వింటాళ్లు) సివిల్ సప్లై గోదాములకు చేరగా ఇందులో సుమారు 250కిపైగా ఏసీకేల బియ్యాన్ని ఒకే ఒక్కడు గా వ్యవహరిస్తున్న ఈ టీప పాసింగ్ చేశాడు. అంటే ఈ లెక్కన రీసైక్లింగ్ దందా జోరుగా సాగుతున్న తరుణంలో ఉదాహరణకు 100 ఏసీకేలకు సుమారు రూ.30 వేల చొప్పున లెక్కేసినా ఈయనకు ఒక ఖరీఫ్ సీజన్ లోనే రూ.30 లక్షలకుపైగా ఆదాయం సమకూరింది. ఇలా ఏడాదిలో రెండు సీజన్ల లెక్కన ఎనిమిదేళ్లలో సదరు టీప ఎన్ని రూ.కోట్లు కూడబెట్టాడు అనే అంశంపై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ప్రస్తుతం ఆరా తీస్తున్నట్లు తెలిసింది. - అక్షరదర్బార్, నిఘావిభాగం

చేయి తడపాల్సిందే..

హనుమకొండ జిల్లాలో పరకాల ఎస్టీవో ఆఫీస్ అవినీతికి అడ్డాగా మారుతోంది. కార్యాలయంలో పనులు కావాలంటే చేతులు తడపాల్సిందే అంటున్నారు బాధితులు. జూనియర్ అసిస్టెంట్లను ప్రసన్నం చేసుకోవాల్సిందేనని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ వచ్చినా, సరెండర్ లీవ్‌లు కావాలన్నా, మెడికల్ బిల్లులు పొందాలన్నా, సప్లమెంటరీ బిల్లులు త్వరగా పూర్తి కావాలన్నా జూనియర్ అసిస్టెంట్ దివ్యమైన ఆశీస్సులు కావాల్సిందేనని ప్రభుత్వ అధికారులు వాపోతున్నారు. ఉద్యోగ విరమణ చేసి బిల్లుల కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నూతనంగా ప్రమోషన్లు పొందితే వాటిపై తమకు కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మూడు నెలల కింద పరకాల ఎస్ టీ వీ ఆఫీస్‌కు కొత్తగా వచ్చిన జూనియర్ అసిస్టెంట్ చేతివాటంతో కార్యాలయానికి రావాలంటేనే భయపడుతున్నామని ఉద్యోగులు పేర్కొంటున్నారు. టోకెన్ తీసుకునేందుకు జూనియర్ అసిస్టెంట్ దగ్గరికి వెళ్తే పలు కారణాలతో పక్కకు పెడుతున్నారని అవన్నీ సులువుగా కావాలంటే ముడుపులు అందాల్సిందేనని అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎస్టీవో ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్ వసూళ్ల దందాపై దృష్టిపెట్టాలని కోరుతున్నారు.

– అక్షర దర్బార్, పరకాల

04

- పరకాల ఎస్టీవో ఆఫీస్‌లో వసూళ్ల దందా
- జూనియర్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం
- బిల్లుల కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్న ఉద్యోగులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

ఓవర్ లోడ్ రాజకీయం..!!

బీఆర్ఎస్ రావు వర్సెస్ కాంగ్రెస్ రావు

- బీఆర్ఎస్ నేత లారీలు పట్టుకున్న పోలీసులు
- కాంగ్రెస్ లీడర్ పట్టించాడంటూ ఆరోపణలు

02

ఏసీబీకి చిక్కిన లైన్ ఇన్ స్పెక్టర్

రూ.26 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులు

03

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

సీజన్@ రూ.30లక్షలు!

- టెక్నికల్ అసిస్టెంట్ గా పౌర సరఫరాల సంస్థలో అడుగు
- సివిల్ సప్లై గోదాముల వద్ద సీఎంఆర్ పాసింగ్ విధులు.. అక్రమార్జనే టార్గెట్
- భీమారంలోని తన ఇల్లే అడ్డాగా రైస్ మిల్లర్లతో చర్చలు.. బెదిరింపులు
- ముడుపులు తీసుకుని టెస్టులు లేకుండా నాణ్యత లేని బియ్యం పాసింగ్
- ఇలా ఏటా రెండు సీజన్లలో రూ.60 లక్షలకుపైగా ఆర్జన
- ఎనిమిదేళ్లలో ఒక టీపే రూ.కోట్లు కూడబెట్టిన వైనం
- ప్రభుత్వ నిఘావిభాగాల ఆరా... అధికారుల విస్మయం

అక్షరదర్బార్, నిఘావిభాగం :
అవుట్ సోర్సింగ్ ఉద్యోగి. పౌరసరఫరాల సంస్థలో టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ)గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇందులో ఏముంది అనుకుంటే పప్పులో కాలేసినట్లే.. ఒక ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ కు లేని ఆమ్ దాన్ ఈ అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి ఉంది. ఇతను టీఏగా పౌరసరఫరాల సంస్థలో చేరి ఎనిమిదేళ్లు అవుతుందో లేదో గానీ రూ.కోట్లు ఆర్జించాడు. వరంగల్ మహానగరంలో నగర నడిబొడ్డున హనుమకొండ భీమారంలో ఈ టీఏకు విశాలమైన ఓ భవనం ఉంది. రూ.కోట్ల పెట్టుబడులతో బిజినెస్ చేస్తున్న రైస్ మిల్లర్లు విధి లేని పరిస్థితిలో తమ స్థాయిని పక్కనపెట్టి ఇతని ఇంటికి చేరుకుంటున్నారు. తమ బిజినెస్ ఆటంకం లేకుండా ముందుకు వెళ్లడానికి ఆయనతో చీకటి పడ్డాక మాట్లాడుతున్నారు. ఇంకేముంది అవగాహన కుదరగానే తెల్లవారి సదరు రైస్ మిల్లర్ల బియ్యం ఎలా ఉన్నా పరీక్షలు లేకుండా సివిల్ సప్లై గోదాముల్లోకి పాసింగ్ అవుతున్నాయి. ఇలా ఒక్కో ఏసీకే ద్వారా ఈ టీఏకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ముడుతున్నాయి. ఈయన పని చేస్తున్న జిల్లాలో కేవలం గత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి

ఇప్పటివరకు దాదాపు 300కుపైగా ఏసీకేల బియ్యం (ఒక్కో ఏసీకే 290 క్వింటాళ్లు) సివిల్ సప్లై గోదాములకు చేరగా ఇందులో సుమారు 250కిపైగా ఏసీకేల బియ్యాన్ని ఒకే ఒక్కడు గా వ్యవహరిస్తున్న ఈ టీఏ పాసింగ్ చేశాడు. అంటే ఈ లెక్కన రీసైక్లింగ్ దందా జోరుగా సాగుతున్న తరుణంలో ఉదాహరణకు 100 ఏసీకేలకు సుమారు రూ.30 వేల చొప్పున లెక్కేసినా ఈయనకు ఒక ఖరీఫ్ సీజన్ లోనే రూ.30 లక్షలకుపైగా ఆదాయం సమకూరింది. ఇలా ఏడాదిలో రెండు సీజన్ల లెక్కన ఎనిమిదేళ్లలో సదరు టీఏ ఎన్ని రూ.కోట్లు కూడబెట్టాడు అనే అంశంపై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ప్రస్తుతం ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

- ఇల్లే అడ్డాగా ముడుపులు

ప్రస్తుతం ఈయన ఉంటున్న జిల్లాలోనే టీఏగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ జిల్లాలో పౌరసరఫరాల సంస్థలో అవుట్ సోర్సింగ్ పై ముగ్గురు టీఏలు పనిచేస్తుండగా ఉన్నతాధికారుల ఆశీస్సులతో ఇద్దరు టీఏలను జిల్లా కార్యాలయానికి పరిమితం చేస్తున్న ఈయన ఒక్కడే అన్నీ తానై సివిల్ సప్లై గోదాముల వద్ద సీఎంఆర్ పాసింగ్ లో కీలకపాత్ర వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గత 8 ఏళ్ల నుంచి తన పాత్ర లేకుండా జిల్లాలో సివిల్ సప్లై గోదాముల వద్ద సీఎంఆర్ పాసింగ్ కానీ పరిస్థితి సృష్టించాడు. ఇంకేముంది ఈయన గారిది ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తోంది. రైస్ మిల్లర్లు ఎలాంటి కక్కుర్తి పాల్పడకుండా ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం మిల్లింగ్ చేసి సీఎంఆర్ డెలివరీ కోసం గోదాముల వద్దకు బియ్యాన్ని పంపినా అనకొండ వంటి ఈ టీఏను సంప్రదించకపోతే పాసింగ్ కాని స్థితి నెలకొంది. పరిశీలన, కలర్ టెస్ట్ తదితర పరీక్షలతో కొర్రీలు పెట్టి రిజెక్ట్ చేస్తే లారీ కిరాయి, ఎగుమతి, దిగుమతులు వంటివి ఇలా ఖర్చులు తడిసి మోపెడవుతాయని బెంబేలెత్తిపోతున్న రైస్ మిల్లర్లు ఈ టీఏ చెప్పింది విని తలుపుతున్నారు. ఇందులో భాగంగా మిల్లర్లు సాయంత్రం ఏడు గంటల తర్వాత భీమారంలోని సదరు టీఏ ఇంటికి చేరుకొని చర్చించాక అవగాహన మేరకు ముడుపులను సమర్పిస్తున్నారు. పాసింగ్ చేయాల్సినవి రీసైక్లింగ్ బియ్యమైతే ఒక్కో ఏసీకేకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు కూడా సదరు టీఏ వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఇక ధాన్యాన్ని మిల్లింగ్ చేసి రైస్ మిల్లర్లు గోదాముల వద్దకు సీఎంఆర్ డెలివరీ కోసం పంపుతున్న బియ్యానికైతే ఏసీకేకు రూ.10 వేలకు తగ్గకుండా ఈయన కలెక్షన్ చేస్తున్నట్లు సమాచారం. అంతేకాదు దాడుల కోసం వివిధ సందర్భాల్లో జిల్లాకు చేరుకునే పౌరసరఫరాల సంస్థలోని విజిలెన్స్ బృందం వెంట ఉన్నతాధికారులు తనను పంపిస్తుండటాన్ని అవకాశంగా చేసుకుంటున్న ఇతను టీఏగా రైస్ జిల్లాలోని రైస్ మిల్లర్లను ఏదో ఒక సాకుతో బెదిరింపులకు సైతం గురి చేస్తున్నట్లు తెలిసింది.

- నిఘావిభాగాల ఆరా

సివిల్ సప్లై గోదాముల వద్ద సీఎంఆర్ పాసింగ్ లో ఏసీకే లెక్కన రేటు ఫిక్స్ చేసి రైస్ మిల్లర్ల నుంచి ముడుపులు గుంజుతుండటం, ఆశించిన డబ్బు అందగానే నాణ్యతలేని బియ్యాన్ని పాసింగ్ చేస్తుండటం, జిల్లాలో తనతో సహా ముగ్గురు టీఏలు ఉండగా ఇద్దరిని జిల్లా కార్యాలయానికి పరిమితం చేస్తున్న టిఏ తీరుపై 'అక్షరదర్బార్' పత్రికలో ప్రచురితమైన కథనాలు సర్వత్రా చర్చకు తెర లేపాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు సదరు టీఏ వ్యవహారం, అక్రమ బాగోతం, వసూళ్ల దందా, రైస్ మిల్లర్లను బెదిరింపులకు గురిచేస్తుండటంపై లోతుగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఈ టీఏకు సంబంధించి అక్రమార్జనపై ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. గత 8 ఏళ్లలో పాసింగ్ పేరుతో ఈయన రూ.కోట్లు గడించాడని నిఘా విభాగాల దృష్టికి వచ్చినట్లు సమాచారం. అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఒక టీఏ అక్రమ సంపాదన నిఘా విభాగాల అధికారులను విస్మయ పరుస్తున్నట్లు తెలిసింది. టీఏ రెగ్యులర్ ఉద్యోగి అయితే బాధ్యత ఉండేదని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి కావటం వల్ల అందిన కాడికి దండుకోవటమే పనిగా పెట్టుకున్నాడనే చర్చ జరుగుతుంది. ఇదే సమయంలో ఈ టీఏ పాసింగ్ తో గోదాముల్లోకి చేరిన బియ్యాన్ని పరిశీలిస్తే బండారం బయటకు వస్తుందనే టాక్ కూడా వినిపిస్తోంది.

(రేపటి సంచికలో మరిన్ని వివరాలు)

ఓవర్ లోడ్ రాజకీయం..!

- బీఆర్ఎస్ రావు వర్సెస్ కాంగ్రెస్ రావు
- బీఆర్ఎస్ నేత లారీలు పట్టుకున్న పోలీసులు
- కాంగ్రెస్ లీడర్ పట్టించాడంటూ ఆరోపణలు

అక్షర దర్బార్,కాటారం : మహదేవపూర్ మండలంలో ఇసుక ఓవర్ లోడ్ రాజకీయం రాజుకుంటోంది.మహదేవపూర్ మండలానికి చెందిన ఓ బీఆర్ఎస్ నేత లారీలు ఇసుకతో వెళ్తున్న క్రమంలో మంగళవారం అర్ధరాత్రి ఓవర్ లోడ్తో పట్టుబడగా దాని చుట్టూ రాజకీయం అలుముకుంటుంది.మండలంలోని క్వారీల నుండి ఓవర్ లోడ్తో ఇసుక లారీలు వెళ్తుండగా కక్ష్య పూరితంగానే బీఆర్ఎస్ నేతకు చెందిన లారీలను పట్టుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయితే మంగళవారం అర్ధరాత్రి ఓవర్ లోడ్ తో ఐదు ఇసుక లారీలు వెళ్తుండగా బీఆర్ఎస్ నేతకు చెందిన నాలుగు లారీల మీదనే కేసులు నమోదు చేసినట్లు తెలుస్తుంది.మరో లారీని అధికార పార్టీ నేతలు డీల్ కుదిర్చి పంపించినట్లు సమాచారం.ఏది ఏమైనా బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఓ వెలుగు వెలిగిన సదరు బీఆర్ఎస్ నేత లారీలను పట్టుకున్న తీరు ప్రస్తుతం మండలంలో హాట్ టాపిక్ గా మారింది.పోలీసులు సైతం అధికారంలో ఉన్న వారికి మాత్రమే వత్తాసు పలుకుతుండగా అదంతా పోలిస్ కానూనే అంటూ మేధావులు హితబోధనలు చేస్తున్నారు.

బీఆర్ఎస్ రావు వర్సెస్ కాంగ్రెస్ రావు

మహదేవపూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నేత లారీలు పట్టుబడిన ఘటనలో అదే మండలానికి చెందిన కాంగ్రెస్ లీడర్ ప్రమేయముందంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారిద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కాగ ఇరువురి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే విబేధాలున్నాయనేది బహిరంగ రహస్యమే.గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడూ ఆ రావు కీలకంగా వ్యవహరించగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ఈ రావు కీలకంగా వ్యవహరిస్తుండడం విశేషం.అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఓడిపోవడంతో బీఆర్ఎస్ రావు తనకున్న లారీల ద్వారా జీవన విధానాన్ని కొనసాగిస్తుండగా అవకాశం కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్ రావు లారీలు నడిచే విధానం , అందులోని లొసుగులని,అధికారాన్ని ఉపయోగించుకుని బీఆర్ఎస్ రావుకి చెందిన

లారీలను పట్టించడం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.రాజకీయం చేయాలి కాని బిజినెస్ లో రాజకీయమేంటని ఓ వర్గం చర్చించుకుంటుండగా ఏదైనా రాజకీయమే మా ఎజెండా అంటూ మరో వర్గం చర్చించుకుంటున్న తీరు మండలంలో చర్చలకు దారి తీస్తుంది.

ఈఎన్సీపై ప్రశ్నల వర్షం..

కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరైన నాగేందర్

దాదాపు మూడు గంటలపాటు విచారణ

అక్షరదర్బార్, హైదరాబాద్ : కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతోంది. బుధవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఈఎన్సీ నాగేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా నాగేందర్పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. దాదాపు మూడు గంటలపాటు 130కి పైగా ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పూర్తి అయినట్లు ఇచ్చిన సర్టిఫికెట్లో నిబంధనలు పాటించలేదని నాగేందర్ తెలిపారు. రామగుండం ఈఎన్సీ చేతిలోనే మూడు బ్యారేజీలు నడిచినట్లు కమిషన్ ముందు చెప్పారు. మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లే బ్యారేజీలలో లీకేజీలు జరిగాయా అని.. గేట్స్ ఆపరేషన్ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి? నీళ్లను ఎవరు స్టోరేజ్ చేయమన్నారని కమిషన్ ప్రశ్నించింది. అలాగే వరదల సమయంలో గేట్లు ఓపెన్ చేయకూడదని ఎవరు ఆదేశించారని నాగేందర్ను క్వశ్చన్ చేసింది. పరిమితికి మించి మ్యారేజీలలో నీళ్లను స్టోర్ చేయమని ఎవరు ఆదేశించారని కమిషన్ అడిగింది. మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్ డిపార్ట్మెంట్ మాన్యువల్ ప్రిపేర్ చేసిందా అంటూ ఈఎన్సీ నాగేందర్ను కాళేశ్వరం కమిషన్ ప్రశ్నించింది. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లనే మూడు బ్యారేజీలు డ్యామేజ్ అయ్యాయా అని కమిషన్ ప్రశ్నించగా.. 2021 జనవరి వరకు ఆపరేషన్ సైన్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేకమైన సిబ్బంది లేరని కమిషన్ ముందు నాగేందర్ తెలిపారు.

ఘనంగా కొండా మురళి బర్త్ డే వేడుకలు

- **నందనాయక్ తండాలో అన్నదానం**
- **హాజరైన మంత్రి సురేఖ**

అక్షరదర్బార్, వరంగల్: కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను జరిపారు. వరంగల్ జిల్లాలో గీసుకొండ మండలంలోని నందనాయక్ తండా వద్ద జరిగిన కొండా మురళి జన్మదిన వేడుకలకు రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆమె తమ పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొండా మురళి జన్మదిన వేడుకలను జరిపారు.

- రక్తదానం

వరంగల్ లో 19 డివిజన్ పరిధిలోని కాశిబుగ్గకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత పల్లకొండ హరి ఆధ్వర్యంలో కొండా మురళి జన్మదిన వేడుకలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నేత గోపాల నవీన్ రాజు నేతృత్వంలో హనుమకొండ హంటర్ రోడ్డులోని కన్వెన్షన్ హాల్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పల్లగొండ హరికుమార్ బృందం రక్తదానం చేసింది. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవత దృక్పథంతో ఉండాలని, మానవసేవే దేవుని సేవగా పేర్కొంటూ రక్త దాతలకు అభినందనలు తెలిపారు. వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కొండ అభిమానులు చింతరాజు, గిరి పుష్ప, పడాల శ్రీనాథ్, ఠాకూర్, రాకేష్ సింగ్, నాగరాజు, చిన్నరాజు, కుతాటి సాంబరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న మంత్రి కొండా సురేఖ

ఇసుక దొంగలపై చర్యలేవి..?

- **తొర్రూరులో పట్టపగలే అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులు**
- **పట్టించుకోని రెవెన్యూ అధికారులు**

అక్షర దర్బార్,తొర్రూరు: పట్టణ కేంద్రంలో ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా పట్టపగలే ఇసుకను తరలిస్తున్నారు. రెవెన్యూ అధికారులు మాత్రం మొద్దునిద్ర వీడడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎవరైనా అధికారులకు సమాచారం అందించిన వెంటనే అక్రమ ఇసుక రవాణా చేసే అక్రమార్కులకు అధికారులే ఫోన్ చేసి ట్రాక్టర్లను తప్పించుకోమని చెబుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఒక వైపు చెబుతున్న అధికారుల తీరు మాత్రం "కంచే చేను మేస్తే కాపు ఎవరు అన్న చందగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై రెవెన్యూ అధికారులను వివరణ కోరితే ఎలాంటి అనుమతులు లేవని చెప్పుకు రావడం విడ్డూరంగా ఉంది. అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు లేకుండా రాత్రి, పగలు అనే తేడా లేకుండా తొర్రూరు మండలంలోని మడిపల్లి, కంటాయాపాలెం, నెల్లికుదురు మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి, నరసింహులపేట మండలంలోని కొమ్ములవంచ గ్రామాల మీదుగా దాదాపు 20 ట్రాక్టర్లకు పైబడి అక్రమ రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆకేరు వాగులో నీరు ఉన్నప్పటికీ నీటి నుండి ఇసుకను తోడేస్తున్నారు. ఇలాంటి అక్రమ దందాలకు అధికారుల అండదండలే పుష్కలంగా ఉన్నాయంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణా ఈ విధంగానే కొనసాగిస్తే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటి రైతుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది. తొర్రూరు రెవెన్యూ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అక్రమ రవాణాకు అడుకట్ట వేసి అక్రమ ఇసుక రవాణాకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..?

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్

సీఐపై ఫోక్సో కేసు

అక్షర దర్బార్, నిఘావిభాగం: నగరంలోని ఓ పోలీస్ స్టేషన్ లో ఒక సీఐపై ఫోక్సో కేసు నమోదైనట్లు తెలిసింది. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ అపార్ట్ మెంట్ లో నివాసం ఉంటున్న సీఐ ఓ మైనర్ బాలికను వేధించడంతో బాధితురాలు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైనట్లు సమాచారం. సదరు సీఐ గతంలో ఉమ్మడి వరంగల్ లోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించినట్లు తెలిసింది. సీఐపై ఫోక్సో కేసు నమోదు కావటం చర్చనీయమైంది. అయితే ఓ సీఐపై ఫోక్సో కేసు నమోదైనట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని పోలీసు అధికారులు వెల్లడించారు.

ఏసీబీకి చిక్కిన లైన్ ఇన్స్పెక్టర్

రూ.26 వేలు తీసుకుంటూ పట్టుకున్న అధికారులు

అక్షర దర్బార్, కొత్తగూడెం: అవినీతి నిరోధక శాఖకు మరో అవినీతి చేప చిక్కింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఎలక్ట్రిసిటీ లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. కరకవాగు గ్రామానికి చెందిన వ్యక్తిని విద్యుత్ సరఫరా విషయంలో రూ.26 వేలు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో బాధితుడు నుంచి నగదు తీసుకుంటుండగా వలపన్ని అధికారులు పట్టుకున్నారు. లైన్ ఇన్స్పెక్టర్ పై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు

ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులుండొద్దు

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి: ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో 2024-25 వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా పౌర సరఫరాల సంస్థ, శాఖ ఆధ్వర్యంలో మార్కెటింగ్, సహకార, డిఆర్డీఓ, వ్యవసాయ, తూనికలు, కొలతలు శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. సన్న మరియు దొడ్డు రకం ధాన్యాలను సకాలంలో, వేరువేరు కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయడానికి కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ, రకాలను గుర్తు పట్టేందుకు స్పష్టమైన మార్కింగ్ చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ మొదటి వారం నుండి ధాన్యం కొనుగోలు

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున, ముందస్తు చర్యలతో పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణను మండల, జిల్లా అధికారులు పర్యవేక్షణకు నియమించనున్నట్లు తెలిపారు. రవాణాకు ఓపిఎంఎస్ ఎలాంటి తప్పులు లేకుండా నమోదులు చేయాలని పేర్కొన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం గుర్తించడానికి వీలుగా పరికరాలు ద్వారా పరిశీలన చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు నూతనంగా అందుబాటులోకి తెచ్చిన సాఫ్ట్ వేర్ ను డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు.

బిసి పవర్ మండల అధ్యక్షుడిగా భూస రాజు

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట మండల బిసి పవర్ మండల అధ్యక్షుడిగా మహేశ్వరం గ్రామానికి చెందిన భూస రాజు నియమితులయారు. బీసీ పవర్ నియోజకవర్గ అధ్యక్షులు బానే సుభాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర బీసీ పవర్ అధ్యక్షులు, బీసీ కులాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ హాజరై మాట్లాడారు. అనంతరం మండల అధ్యక్షుడుగా భూస రాజు ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు భూస రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడుగా ఎన్నికొన్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మచ్చిక రాజు గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వరంగంటి కవిత, డివిజన్ అధ్యక్షురాలు గాదం స్వప్న, రేఖ, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొమ్మ శ్రీకాంత్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు మూటం కన్నీ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

పోలీసు విధులపై అవగాహన అవసరం

తొర్రూరు సీఐ జగదీష్

అక్షర దర్బార్, తొర్రూరు: పోలీసు శాఖ నిర్వహణ, సిబ్బంది విధులు, ఉపయోగించే వాహనాలు, ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి ప్రజలకు అవగాహన ఉండాలని తొర్రూరు సిఐ జగదీష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మ రణ వారోత్సవాలలో భాగంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఓపెన్‌హౌస్‌ను సీఐ ప్రారంభించారు. పోలీసులు వినియోగించే తుపాకులు, ఆయుధాలపై ఆయా పాఠశాలల విద్యార్థులకు వివరించారు. పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు చేసిన సేవలను గుర్తు చేశారు. ఓపెన్‌హౌస్ లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తాయని, పోలీసు శాఖపై అవగాహన పెంచేందుకు దోహదపడుతాయని చెప్పారు. వీధి నిర్వహణలో ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను కోల్పోయిన అమరుల త్యాగాలను గుర్తించుకుని విధి నిర్వహణలో ముందుకు సాగాలని సిబ్బందికి సూచించారు. శాంతి భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈడీ ఆఫీస్ కు అమోయ్ కుమార్

- భూకేటాయింపుల్లో అవకతవకల కేసులో..
- విచారణకు హాజరైన సీనియర్ ఐఏఎస్
- హాట్ టాపిక్ గా నాటి రంగారెడ్డి కలెక్టర్ వ్యవహారం

అక్షరదర్బార్, హైదరాబాద్ : భూకేటాయింపుల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ ఈడీ విచారణకు హాజరయ్యారు. బుధవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి తన న్యాయవాదితో కలిసి వచ్చారు. భూకేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని ఐఏఎస్‌కు ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా అమోయ్ కుమార్ పనిచేశారు. ఆసమయంలో అబ్దుల్లాపూర్ మెట్ భూకేటాయింపుల్లో భారీగా అక్రమాలు జరిగాయన్న కేసులో అమోయ్‌కుమార్‌పై ఆరోపణలున్నాయి. 50 ఎకరాల భూదాన్ భూముల అన్యాక్రాంతం అయినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. విజిలెన్స్ విచారణలో భూదాన్ భూముల భాగోతం వెలుగులోకి వచ్చింది. ఇదే వ్యవహారంలో అప్పటి ఎమ్మార్వో జ్యోతిపై కేసు నమోదు అయిన సంగతి విధితమే. జ్యోతిపై కేసు నమోదు అయిన తరువాత విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. విజిలెన్స్ విచారణ ఆధారంగా ఈడీ దర్యాప్తు జరిపింది. ఈ క్రమంలో అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా అమోయ్ కుమార్ ఉండడంతో ఆయనకు నోటీసు జారీ చేసిన ఈడీ.. ఈరోజు విచారణ చేపట్టింది.

ఇదీ విషయం...

నాగారంలోని సర్వే నెంబర్ 181, 182 లోని 102.2 ఎకరాలపై కొంత కాలంగా వివాదం నడుస్తోంది. ఇందులో 50 ఎకరాల భూమి భూదాన్ బోర్డ్‌కు చెందినదని బోర్డ్ వాదిస్తోంది. అయితే ఈ భూమి జబ్బార్దస్త్ ఖాన్ అనే వ్యక్తి పేరు మీద రిజిస్ట్రేషన్ అయి ఉంది. తరువాత కాలంలో జబ్బర్దస్త్ ఖాన్ కొడుకు హాజీ ఖాన్ ఈ 50 ఎకరాలు ల్యాండ్‌ను భూదాన్ బోర్డ్‌కు దానం చేశారు. అయితే 2021లో హాజీఖాన్ వారసురాలినంటూ 40 ఎకరాలు తనదేనని ఖాదురున్నీసా అనే మహిళ దరఖాస్తు చేసింది. దీంతో ఆఘమేఘాల మీద ఆమె పేరు మీద భూమి రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. క్షేత్ర స్థాయిలో ఆర్డీవో, తహశీల్దార్, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్ ఆమెకి అనుకూలంగా పని చేసినట్లు విచారణలో బయటపడింది. అనంతరం ఈ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీకి అమ్మకాలు చేసినట్లు విచారణలో తేలింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ ఈడీ విచారణ ప్రస్తుతం రాజకీయవర్గాల్లోనూ ఆసక్తిరేపుతోంది.

తక్షణమే కేసులు నమోదు చేయాలి

ఆత్మకూరు పీఎస్ ను తనిఖీ చేస్తున్న సీపీ ఝా

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ..

అక్షరదర్బార్, హన్మకొండ: నేర ఆరోపణతో వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే కేసు నమోదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. పరకాల ఏసీపీ కిశోర్, ఇన్స్పెక్టర్ సంతోష్ మొక్కను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, దర్యాప్తు వివరాలను ఇన్స్పెక్టర్ సంతోష్‌ను సీపీ అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గటుగానే పోలీసులు. నీజాయితీతో పని చేయాలని సూచించారు. పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ఇతర సిబ్బంది ఉన్నారు.

వయనాడులో ప్రియాంకగాంధీ

నామినేషన్ దాఖలు..

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,
- అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీతోపాటు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరు

అభివాదం చేస్తున్న ప్రియాంక గాంధీ

అక్షరదర్బార్, హైదరాబాద్: కేరళలోని వయనాడ్ లోక్సభ స్థానం ఉప ఎన్నికకు కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ, ఎంపీ రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఛత్తీస్గఢ్ మాజీ సీఎం భూపేశ్ బఘేల్ హాజరయ్యారు. ఉపఎన్నిక నామినేషన్ దాఖలు చేసేందుకు తల్లి సోనియా గాంధీతో కలిసి మంగళవారం రాత్రే ప్రియాంక వయనాడ్ చేరుకున్నారు. ముందుగా బుధవారం ఉదయం నాయకుల సమక్షంలోనే తన నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు. ఆ తర్వాత కాల్పేట్టాలో ఏర్పాటు చేసిన భారీ రోడ్ షోతో వయనాడ్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. యూడీఎఫ్ నేతలు, కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు భారీగా తరలివచ్చారు. రోడ్ షో అనంతరం కేడబ్ల్యూఎ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్, ప్రియాంక ప్రసంగించారు.

మొదటిసారి నా కోసం ప్రచారం..

వయనాడ్ ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం తనకు దక్కిన గౌరవమని ప్రియాంక గాంధీ అన్నారు. 'తల్లి సోనియా, సోదరుడు రాహుల్ గాంధీ, పార్టీ నేతల కోసం నేను 35 ఏళ్లుగా ఎన్నికల ప్రచారాలు చేశా. మీ అందరి మద్దతుతో నా కోసం నేను ప్రచారం చేయడం ఇదే మొదటిసారి. నాకు అవకాశం ఇస్తే వయనాడ్ ప్రజలకు ప్రాతినిధ్యం వహించడాన్ని గౌరవంగా భావిస్తున్నా. కొండచరియలు విరిగిపడిన పుడు అందరూ ఒకరినొకరు సాయం చేసుకోవడం నేను చూశాను. మీ ధైర్యమే నాకు స్ఫూర్తిని ఇచ్చింది. మీ కుటుంబంలో భాగం కావడం నాకు గౌరవం' అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

చేయి తడపాల్సిందే..

- పరకాల ఎస్ టీవో ఆఫీస్ లో వసూళ్ల దందా
- జూనియర్ అసిస్టెంట్ ఇష్టారాజ్యం
- బిల్లుల కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్న ఉద్యోగులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లాలో పరకాల ఎస్టీవో ఆఫీస్ అవినీతికి అడ్డాగా మారుతోంది. కార్యాలయంలో పనులు కావాలంటే చేతులు తడపాల్సిందే అంటున్నారు బాధితులు. జూనియర్ అసిస్టెంట్లను ప్రసన్నం చేసుకోవాల్సిందేనని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ వచ్చినా, సరెండర్ లీవ్‌లు కావాలన్నా, మెడికల్ బిల్లులు పొందాలన్నా, సప్లమెంటరీ బిల్లులు త్వరగా పూర్తి కావాలన్నా జూనియర్ అసిస్టెంట్ దివ్యమైన ఆశీస్సులు కావాల్సిందేనని ప్రభుత్వ అధికారులు వాపోతున్నారు. ఉద్యోగ విరమణ చేసి బిల్లుల కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నూతనంగా ప్రమోషన్లు పొందితే వాటిపై తమకు కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎస్టీవో ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్ వసూళ్ల దందాపై దృష్టిపెట్టాలని కోరుతున్నారు.

కదంతొక్కిన విద్యార్థులు

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి..
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

అక్షరదర్బార్, హనుమకొండ : రాష్ట్రవ్యాప్తంగా మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రూ. 6,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్ర ప్రభుత్వ పతనం తప్పదని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, భాష బోయిన సంతోష్ డిమాండ్ చేశారు. బుధవారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్ నుండి వేలాది విద్యార్థులు భారీ ర్యాలీతో కదం తొక్కుతూ హన్మకొండ కలెక్టరేట్ ను ముట్టడించి గంటసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ప్రణీత్ గౌడ్, సంతోష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరించడం వలన వేలాది పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ ఉద్యమ కళాకారుల జిల్లా కన్వీనర్ గా గడ్డం స్వరూప

అక్షర దర్బార్ ,భూపాలపల్లి : భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమ పోరం కళాకారుల విభాగం జిల్లా కన్వీనర్ గా గడ్డం స్వరూపను ఎన్నికున్నట్లు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రావు ప్రకటించారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ.. కళాకారుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని అన్నారు. కళాకారుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి, కన్వీనర్ యొల్ల పోశెట్టి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గడ్డం సుధాకర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రాణాలు పోతేగానీ.. పట్టించుకోరా..?

- విద్యుత్ అధికారులకు ప్రాణాలంటే లెక్కలేదా?
- చుట్టూ పొదలు మధ్యలో ట్రాన్స్ ఫార్మర్..
- ప్రజలకు పొంచిఉన్న విద్యుత్ ప్రమాదం..
- పచ్చని గడ్డిలో నేలమట్టంలో ట్రాన్స్ ఫార్మర్..
- డేంజర్ సూచికలు కూడా పెట్టని అధికారులు..
- గడ్డికోసం పశువులు వెళ్తే అంతే సంగతి..
- తెలియని వారు వెళ్తే ప్రాణం దక్కదు..
- విద్యుత్ అధికారులకు కనబడటం లేదా..?
- బిల్లులకు అయితే బరాబర్ వస్తారు కదా..?
- మరి బిల్లుల్లో ఉన్న బాధ్యత పనిలో ఉండదా..?

అక్షర దర్బార్/కేసముద్రం: కరెంట్ బిల్లులు సరిగా కట్టకుంటే కనెక్షన్ కట్ చేసే అధికారులకు ప్రమాద భరితంగా ఉన్న కరెంట్ స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్ లపై కనీసం బాధ్యత ఉండదని పొదలలో ఉన్న ట్రాన్స్ఫారమే నిరూపిస్తుందని చెప్పవచ్చు.నిర్లక్ష్యానికి

ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు

నిదర్శనంగా అధికారుల బాధ్యతారహిత్యానికి పరాకాష్టగా పవర్ సప్లై అధికారులు వ్యవహరిస్తున్నారంటూ ప్రజలు బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పచ్చని గడ్డి ఉందని పశువులు అటుగా వెళ్తే అంతే సంగతి.. ఇక మనుషులైతే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందే.మెయిన్ రోడ్డు పక్కన ఉన్న వాటి పరిస్థితే ఇలా ఉంటే మరి వ్యవసాయ భూముల్లో ఉన్న వాటి పరిస్థితులు చెప్పనక్కర్లేదు వివరాల్లోకి వెళ్తే.. కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలోని ఒకటవ వార్డులోని మెయిన్ రోడ్డు పక్కన చాల రోజుల నుండి అత్యంత ప్రమాధకరంగా దర్శనమిస్తుంది ఈ ట్రాన్స్ ఫార్మర్.భూమికి మూరేడు ఎత్తులో అత్యంత నిర్లక్ష్యంగా పచ్చని గడ్డిలో కూరుకోపోయిన ట్రాన్స్ ఫార్మర్ లో కరెంట్ సరఫరా జరుగుతోంది.కానీ వర్షం వచ్చినప్పుడు ట్రాన్స్ ఫార్మర్ కింది భాగం వరకు నీళ్లు చేరుతున్నాయంటే సంబంధిత అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.కనీసం కరెంట్ సిబ్బంది అయిన గమనించి ట్రాన్స్ ఫార్మర్ ను మనుషులకు అందకుండా పైకి పెట్టించాలనే ఆలోచన లేకపోవడం,కనీసం డేంజర్ సూచికలు ఏర్పాటు చేయకపోవడం,ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ తీగలతో జాగ్రత్తలు పడటం లాంటి పనిచేయలేదంటే అధికారుల నిర్లక్ష్యం ఎంత ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.ప్రజలు సరిగా కరెంట్ బిల్లులు కట్టకపోతే విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి స్థానికులను చాలా ఇబ్బందుల గురి చేయడం అనేక ప్రాంతాలలో తరుచూ చూస్తూనే ఉంటాం.కానీ ప్రమాదం పొంచి ఉన్న ట్రాన్స్ఫార్మర్ల వద్ద మాత్రం రక్షణ కవచాలను ఏర్పాటు చెయ్యరు.దురదృష్టవశాత్తు తప్పజారీ ఎవరైనా అటుగా వెళ్తే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్నా..ఎవరూపట్టించుకోవడం లేదని స్థానికులు,అటుగా వెళ్లే ప్రజలు వాపోతున్నారు.విద్యుత్ అధికారులకు బిల్లులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలను కాపాడడంలో లేదు.జంతువులతో పాటు మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదముంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదాలు పొంచి ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ కవచాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.మరి అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే మరి..

నాటు సారా తరలిస్తూ పట్టుబడిన వాహనాలు

ఇదరిపై కేసు నమోదు,40లీటర్ల గుడుంబా స్వాధీనం

నర్సంపేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్ నరేష్ రెడ్డి

అక్షర దర్బార్ నర్సంపేట : నాటు సారా రవాణా చేస్తున్న వాహనాల స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్ .నరేష్ రెడ్డి బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నాటు సారాను రవాణా చేస్తున్నారని ఖచ్చితమైన సమాచారం మేరకు సిబ్బంది తో కలిసి నెక్కొండ మండలం పెద్దకోర్పోలు రైల్వే గేట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా చెరువు ముందరి తండాకు చెందిన జరుపుల మోతిరం అనే వ్యక్తి నాటుసారా రవాణా చేస్తూ అధికారులను గమనించి వాహనాన్ని వదిలి పారిపోగా వాహనం మరియు 30 లీటర్ల నాటసారాను స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.కాగా చెన్నారావుపేట మండలం సూరిపల్లి గ్రామ శివారులో వాహన తనిఖీలను నిర్వహించగా కున్సోత్ తండాకు చెందిన కున్సోత్ తిరుమల్ అనే వ్యక్తి నాటు సారాను తన ద్విచక్ర వాహనంపై రవాణా చేస్తూ పట్టుపడగా ద్విచక్ర వాహనాన్ని మరియు 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ లింగేశ్వర్ కానిస్టేబుల్ లో రామ్మూర్తి, స్వర్ణలత, శివరాజ్, నాగరాజు, దిలీప్, హైమద్, రంజిత్ పాల్గొన్నారు

జీరో ఇసుక దందా @ రూ.25వేలు?

అధికార పార్టీ నాయకుల బంధు వర్గం హల్చల్..!

వత్తాసు పలుకుతున్న అధికార యంత్రాంగం

అక్షర దర్బార్,మహాదేవపూర్: మహాదేవపూర్ మండలంలో జీరో ఇసుక దందా లో అధికార పార్టీ నాయకుల బంధు వర్గం హల్ చల్ చేస్తున్నట్లు మండలంలో చర్చ జోరుగా సాగుతుంది. ఒక్కో లారీకి 25 వేల చొప్పున వసూలు చేసి మండలంలోని కొన్ని ముఖ్యంగా కాలేశ్వరం ప్రాంత పరిధిలోని ఇసుక క్వారీలలో లోడింగ్ చేస్తూ లారీలను చెక్పోస్ట్ల నుండి దాటిస్తూ అందిన కాడికి దోచుకుంటున్న వ్యవహారం మండలంలో చర్చనీయంశంగా మారింది. మండలంలోని అధికారులు సైతం వారికి వత్తాసు పలుకుతూ ప్రతినిత్యం 10 నుండి 20 లారీల వరకు జీరో లారీలకు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారం మాదే వచ్చిన దాంట్లో అధికారులకు వాటా ఇస్తూ పెద్ద ఎత్తున జీరో ఇసుక దందాను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మైనింగ్,విజిలెన్స్, ఆర్టీవో, పోలీస్ టీ జి ఎస్ ఎం డి సి అధికారులు సైతం వీరికి తలొగ్గి సహకరిస్తున్నట్లు తెలుస్తుంది. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు అధికారులు కూడా ఏమి చేయలేక వ్యవహరిస్తున్న తీరు మండలంలో చర్చకు దారితీస్తుంది. అందిన కాడికి దంచుకోవడమే లక్ష్యంగా వివరిస్తున్న అధికార పార్టీ నాయకుల తీరును మండల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. జిల్లా స్థాయి అధికారులను సైతం ఒత్తిళ్లకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తూతూ మంత్రంగా దాడులు నిర్వహిస్తూ ఓవర్ లోడ్ కేసులను బుక్ చేస్తున్న పోలీస్ శాఖ జీరో ఇసుక లారీలను చూసి చూడనట్లు వదిలిపెడుతుందని చర్చ కొనసాగుతుంది. ఇప్పటికైనా అధికారులు జీరో ఇసుక దందా ఓవర్ లోడ్ పై దృష్టి సారించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇసుక క్వారీ యజమానులపై అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

అక్షర దర్బార్/కేసముద్రం : ప్రభుత్వ నిబంధనల ప్రకారం విత్తనాలు,ఎరువులు, మందులు వినియోగదారులకు ప్రభుత్వ ధరలకే కొనుగోలు చెయ్యాలని మండల వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న అన్నారు.ఈ మేరకు మండలంలోని దన్నసరి,ఉప్పరపల్లి గ్రామాలలోని ఫెర్టిలైజర్ షాపులలో బుధవారం నాడు వ్యవసాయ శాఖ అధికారులు రిజిస్టర్లను తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..దుకాణదారులు ఎప్పటికప్పుడు కొనుగులు జరుగు వివరాలను రిజిస్ట్రార్ లో పొందుపర్చలన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కొనుగోలు జరపాలని సూచించారు.ప్రతి ఎరువుల డీలర్ విధిగా స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని,స్టాక్ రిజిస్టర్ తో సమానంగా గోడౌన్ బ్యాలెన్స్,ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ సమానంగా ఉండేలా మెయింటైన్ చేయాలని తెలిపారు.రైతులకు ఆధార్ కార్డు మీద మాత్రమే ఎరువులను సరఫరా చేయాలని పేర్కొన్నారు.రైతులు తమకు కావలసిన ఎరువుల కోసం సొసైటీ సెంటర్లకు,

ఎరువుల షాపులకు,ఆగ్రో రైతు సేవా కేంద్రాలకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకు వెళ్లి తమకు కావలసిన ఎరువులను తీసుకోవాలని సూచించారు.మండలంలోని ప్రతి ఎరువుల డీలర్ తమ షాపులో ఉన్నటువంటి అన్ని రకాల కంపెనీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్,ఓ ఫామ్స్,ఎరువులు,పురుగు మందుల లైసెన్సులో పొందుపరచాలని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

అనాథ వృద్ధులు, వికలాంగులను ఆదరించాలి

బాలవికాస ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

అక్షర దర్బార్,తొర్రూరు : అనాధ వృద్ధులు, వికలాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని బాలవికాస ప్రతినిధులు పి.సుజాత అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ భవనంలోని అనాధ వృద్ధులు, వికలాంగులకు నిత్యావసర వస్తువులు, బట్టలు, బెడ్ సీట్లు, పిల్లలకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాల వికాస ప్రతినిధి సుజాత మాట్లాడుతూ...ఎంతోమంది అనాధ వృద్ధులకు అండగా ఉంటూ వారికి కొడుకులు, బిడ్డలు లేకుండా ఇబ్బంది పడే వారికి బాలవికాస అండగా ఉందన్నారు. ఎంతోమందికి సొంత పిల్లలు ఉండి కూడా పట్టించుకోకుండా ఉన్నారని, అలాంటి వారికి లేని అదృష్టం మా అందరికీ వచ్చిందన్నారు. కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు వై.రమ, మెయిన్ కో-ఆర్డినేటర్ ఎం.రమ, జె. శైలజ, శోభారాణి, ఎం.సరిత, దాతలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సొసైటీ డైరెక్టర్ జనార్దన్ రాజు, కాంగ్రెస్ నాయకులు పెద్ది ప్రవీణ్, పద్మ కిరాణం నిర్వాహకులు దొడ్డ సునీత, ఆస్మా, రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు విధులపై అవగాహన అవసరం

తొర్రూరు సీఐ జగదీష్

అక్షర దర్బార్, తొర్రూరు: పోలీసు శాఖ నిర్వహణ, సిబ్బంది విధులు, ఉపయోగించే వాహనాలు, ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి ప్రజలకు అవగాహన ఉండాలని తొర్రూరు సిఐ జగదీష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మ రణ వారోత్సవాలలో భాగంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఓపెన్‌హౌస్‌ను సీఐ ప్రారంభించారు. పోలీసులు వినియోగించే తుపాకులు, ఆయుధాలపై ఆయా పాఠశాలల విద్యార్థులకు వివరించారు. పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు చేసిన సేవలను గుర్తు చేశారు. ఓపెన్‌హౌస్ లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తాయని, పోలీసు శాఖపై అవగాహన పెంచేందుకు దోహదపడుతాయని చెప్పారు. అమరుల త్యాగాలను గుర్తించుకుని విధి నిర్వహణలో ముందుకు సాగాలని సిబ్బందికి సూచించారు. శాంతి భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై రాంజీ నాయక్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.